


కె.వాసవదత్త రమణ

# ఆనందపు అంచు

"ఒకరిలో ఒకరు ఐక్యమయి పోయి ఆనందపు అంచుల్లో విహరించ సాగారిద్దరూ"

పూర్తయిన శృంగారపు కథను చదివిన కవితకి ఒళ్లు వేడెక్కినట్టయ్యింది. కోటి కోరికలు ఆమెలో విచ్చుకున్నాయి. బరువెక్కిన ఒళ్లుతో తూలుతున్న కళ్లతో టైము వంక చూసింది! రాత్రి పదకొండైంది.

'ఆనంద్ ఇంకా రాలేదు? అబ్బా రోజూ ఇంతే! ఎంతసేపు ఆఫీసు, ఆఫీసు తనొక్కడికే ఈ ప్రపంచంలో పెద్ద ఉద్యోగం ఉన్నట్టు ఇంకెవరికీ లేనట్టు'

'ఇంట్లో పెళ్లాం, పిల్లలు ఉన్నారు, వాళ్ల సంగతి చూడాలన్న ఆలోచన అసలు అతనికి ఎప్పుడైనా ఉంటేగా! ఎప్పుడూ జాబ్, జాబ్, జాబ్! ఛ. ఛ జీవితమంటే విసుగ్గా ఉంది' ఆమె మనసంతా చిరాకుగా అయ్యింది!

నెమ్మదిగా లేచి బెడ్‌రూమ్‌లోకి నడిచింది. పిల్లలిద్దరూ మంచి నిద్రలో ఉన్నారు. పిల్లల దుప్పట్లు సరిచేస్తుంటే ఎదురుగా అద్దంలో ఆమె ప్రతిబింబం తళుక్కున మెరిసినట్టనిపించింది! తెల్లటి చీర, తెల్లటి జాకెట్టులో పొందికైన అవయవాలతో మిసమిసలాడుతున్న ఆమె రూపం ఆమెకే ముద్దు వచ్చింది. ఇంకా కొంచెం వయ్యారంగా నిలబడింది!

ఆమె తల నిండా విచ్చుకున్న జాజిపూలు నవ్వుతున్నట్టున్నాయి. ఇందాక పత్రికలో చదివిన కథ ఒక్కసారిగా ఆమె కళ్లముందు మెదిలి ఆమె ఒళ్లు జల్లుమన్నట్లు అయ్యింది.

'అబ్బా! వాళ్లిద్దరు ఎంతగా ఒకళ్లనొకళ్లు రెచ్చగొట్టుకున్నారు! అలా తను ఆనంద్..'

ఆ ఊహకే ఆమె ఒళ్లు వేడెక్కింది! అంతలోనే తన ఆలోచనలకు ఆమెకే సిగ్గేసింది. 'నిజమే! పెళ్లయి ఎనిమిదేళ్లయినా తనకే ఇలా ఉందంటే, పెళ్లికాని వాళ్లు ఎంత వేడెక్కిపోతారో'

ఆమె ఆలోచనల్ని భగ్నం చేస్తూ కాలింగ్ బెల్ మోగింది!

"సారీ కవితా.. బాగా లేటయ్యింది!" అంటూ అలసిపోయిన ముఖంతో ఆనంద్ లోపలికి వచ్చాడు.

"సారీ ఎందుకు? రోజూ మీకిది అలవాటేగా! ఎంతసేపు ఆఫీసు, ఆఫీసు! అదే కదా మీ లోకం!" కోపంతో ఆమె ముఖం ఎరుపెక్కింది.

"సరేలే, ఇంట్లో కూర్చుని ఎన్ని కబుర్లయినా చెబుతావు? బయటికి వచ్చి సంపాదించుకు వస్తే అప్పుడు తెలుస్తుంది?" ఎక్కసంగా అన్నాడు.

"ఆ గొప్ప సంపాదనే? ప్రపంచంలో అందరు మొగాళ్లు ఇలాగే మీలాగే ఉన్నారా ఏంటి? ఏదో నా ముఖాన ఇంత డబ్బులు పారేస్తే మీ బాధ్యత తీరినట్టేనా, భలే మాటలే!" మంటగా అంది.

"పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు నేను ఎంత సంపాదిస్తే సంసారం నడుస్తుంది? చాల్లే, రోజూ ఉండే సణుగుడేగా ఇది! ఆ డబ్బే చేతిలో లేకపోతే తెలుస్తుంది అమ్మగారికి! రోజూ కథలు, నవలలు చదివి అదే నిజమైన జీవితం అనుకుంటావు. అయినా నీకు ఎంత చెప్పినా ఎప్పుడూ అర్థం కాదులే? నా టైం వేస్టు కానీ" కోపంగా లోపలికి వెళ్లిపోయాడు ఆనంద్.

ఎరుపెక్కిన ముఖంతో పెదవి కొరుక్కుంటూ అలాగే నిలబడిపోయింది కవిత!

'ఛీ...ఛీ...ఏం మనిషి? పెళ్లయిన కొత్తలో ఎలా ఉండేవాడో! అసలు కొంగు పట్టుకుని వదిలేవాడు కాదు. ఇప్పుడు నా మాటలు, భావాలు అన్నీ చేదయిపోయాయి.. ఈ మగాళ్లెప్పుడూ ఇంతే' వంటింట్లోకి వెళ్లి అతని స్నానానికి నీళ్లు పడేసి, ఓ పక్క అన్నం కుక్కర్‌లో వేడికి పెట్టింది.

బట్టలు మార్చుకుని టేబుల్ వద్దకు వచ్చి కూర్చున్నాడు ఆనంద్. గబగబ టేబుల్ మీద ఉన్న కంచం తీసుకుంటూ ఉంటే చిరాకు తన్నుకు వచ్చింది కవితకి!

"ఏమిటీ తొందరా, ముందు లేచి స్నానం చేయండి, నీళ్లు కాగాయి!"

"అమ్మో ఇప్పుడా, నాకు అస్సలు ఓపిక లేదు, చాలా ఆకలిగా ఉంది! ముందు అన్నం పెట్టేయి త్వరగా!"

"ఇంత చెమటతో నిద్ర ఎలా పడుతుందో!" వెటకారం ధ్వనించింది ఆమె కంఠంలో!

"కవితా! నాకసలే చాలా అలసటగా ఉంది, అన్నం పెడతావా లేదా? వెళ్లి పడుకోమంటావా!" తీవ్రంగా అన్నాడతను.

మారు మాట్లాడకుండా ఆమె అన్నం వడ్డించింది. కనీసం 'నువ్వు తిన్నావా' అని కూడా అతనడగలేదు. అది ఇంకా ఆమెను బాధించింది. అన్నీ సర్దుకొని పక్క చేరేటప్పటికి ఆనంద్ మంచి నిద్రలో ఉన్నాడు. ఇందాక చదివిన కథతో తన జీవితాన్ని పోల్చుకుంటూ అసంతృప్తితో అతని పక్కకి చేరి ఓ వారగా పడుకుంది! ఒక్క నిముషం కాగానే అతని చేయి ఆమె నడుం చుట్టూ పడింది. చిరాగ్గా పక్కకి తోసేసింది ఆ చెయ్యిని!

ఆమెను బలవంతంగా తన వైపు తిప్పుకుంటూ, "కవితా? ఎందుకంత కోపం?" అంటూ ఆమెను ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు.

"కవితా.. రా, ఇటు తిరుగు" అన్నాడతను.

"అబ్బా వదలండీ, మీరు పడుకోండి" కవిత కన్నీళ్లతో ఆమె దిండు తడిసిపోయింది. మరో పది నిముషాల్లో అతను గాఢనిద్రలో ఉన్నాడు.

'నా మనసేమిటో తెలుసుకోవడం లేదు? నన్ను ప్రేరేపించడం, నా సరదాలు తీర్చడం, చిన్న చిన్న కవ్వింపులు, చిలిపి చేష్టలు ఏమీ లేవు. అంతా రొటీన్ అయిపోయింది లైఫ్! నా జీవితం అంతా పాడయిపోయింది' మనసులో కోరికలు ఆమె శరీరాన్ని కాల్చేస్తున్నాయి. ఆమెకు ఎంత సేపటికి నిద్రపట్టలేదు.

ఆమె కళ్ల ముందు పెళ్లైన కొత్తలో ఆనంద్‌తో గడిపిన మధుర క్షణాలు మెదిలాయి!

కవిత ఒక్క క్షణం దూరంగా ఉంటే అస్సలు భరించలేకపోయేవాడు ఆనంద్!

మరి ఇప్పుడు!!!


* * *

"హలో కవితా? ఇంకా కోపమా?" ఆమెని తన వైపు తిప్పుకుంటూ అన్నాడు!

బుంగమూతి పెట్టి, తల పక్కకి తిప్పుకొంది అలకగా!

"అబ్బా, ఏం ఫోజు ఇంక ఆగలేకపోతున్నాను!"

ఆమెని తమకంగా తనవైపు తిప్పుకుని చటుక్కున ఆమె పెదవి మీద గట్టిగా ముద్దు పెట్టాడు!



నరాలన్నీ జివ్వుమన్నాయి కవితకి! అయినా బింకంగా, అతన్ని వెనక్కి తోసేసి "మీతో ఇక మాట్లాడేదేం లేదు! ఇవాళ సినిమాకి తీసుకెళతానని చెప్పి, తీరిగ్గా ఇప్పుడు రాత్రి తొమ్మిదయ్యాక ఇంటికి వచ్చారు" అంది మంచం మీద అటు తిరిగి పడుకుని!

"సరే, మంచి సినిమా నేను చూపిస్తాను, చూస్తావా" కొంటెగా అన్నాడు రెండు చేతులతో ఆమెను వెనక నుంచి చుట్టేస్తూ!

"చాలు ఆ డబుల్ మీనింగ్ డైలాగ్స్ వద్దు" ఇష్టంగా ఉన్నా విడిపించుకోవడానికి ప్రయత్నం చేసింది!

"కవితా సారీ, సారీ, సారీ! ఇటు తిరుగు ప్లీజ్, ఇంతందంగా తయారయి నన్ను రెచ్చగొట్టేస్తూ అలా దూరంగా జరిగితే ఎలా?" ఆమె నడుం ఒంపు మీద చేయి వేసి నిమురుతూ కంఠం మీద ముద్దు పెట్టాడు చిన్నగా!

ఆనంద్‌ని మల్లెతీగలా అల్లుకుపోయింది పరవశంతో!

★ ★ ★

"గుడ్‌మార్నింగ్ మమ్మీ!" కోరస్‌గా వినిపిస్తున్న పిల్లల గొంతులకి మెలకువ వచ్చింది కవితకి!

ఎదురుగా స్కూలు డ్రెస్సులు వేసుకుని పిల్లలు, ఆఫీసుకు రెడీ అయిన ఆనంద్ కనిపించారు! అప్పటికే బారెడు పొద్దెక్కింది! దిగ్గున లేచి- "అదేమిటి, ఇంత మొద్దు నిద్ర పట్టింది?" కంగారుపడిపోతూ అంది!

"మమ్మీ! డోంట్ వర్రీ! డాడీ నేను, రాహుల్ త్వరగా లేచాం, డాడీ ఆమ్లెట్ కూడా వేసి పెట్టారు. అది తిని, పాలు కూడా తాగేశాము!" చిన్నారి మేఘన ఒళ్లో ఊగుతూ ముద్దుగా అంది!

"కవిత! అన్నం, పప్పు, టమాటా కుక్కర్లో పెట్టాను. కూరలు తరగడం నాకు రాదుగా, పిల్లలు బాక్సులో పప్పు అన్నం తింటారా? కలపనా?" అతను నవ్వుతూ హుషారుగా అన్నాడు.

ఆ నవ్వుతో రాత్రి బాధంతా క్షణంలో మరచిపోయింది.

"ఛ అదేమిటి, నన్ను లేపకుండా మీరు చేయడమేమిటి?" సిగ్గుపడుతూ బాత్‌రూమ్‌లోకి దూరింది.

'ఒక కంట కన్నీరు, ఇంకో కంట పన్నీరు అంటే ఇదే కాబోలు. రాత్రి అతని మీద ఎంత వెర్రి కోపం వచ్చింది? ఇప్పుడేమో ఫ్రెష్‌గా తయారయి గుడ్‌ఫాదర్‌లా బిహేవ్ చేస్తుంటే ముద్దు వచ్చేస్తున్నాడు. లైఫ్‌ని ఎన్ని కోణాల్లోంచి దర్శించాలో?' ఆశ్చర్యంతో మునిగిపోయింది ఆమె మనసు!

రోజులు రొటీన్‌గా గడచిపోతున్నాయి. కవిత తమ్ముడు మురళి పెళ్లి కుదిరిందని ఫోన్ వచ్చింది. ఆమె ఆనందంతో పొంగిపోయింది!

"అక్కా నువ్వు, బావ పది రోజుల ముందే రావాలి. బావకి కూడా ఫోన్ చేస్తాను సరేనా" మురళి అన్నాడు.

"ఎలారా మురళీ? ఏప్రిల్‌లో ముహూర్తాలు పెట్టుకున్నావు? పిల్లలకి పరీక్షల టైం"

"నాకదంతా తెలియదు మీరు డేట్‌లు అడ్జస్ట్ చేసుకుని వచ్చేసేయండి" మురళి ఫోన్ పెట్టేశాడు.

★ ★ ★

"ఏమండీ ఎలాగండీ? మురళి పెళ్లిరోజుకి పిల్లలు పరీక్షలు మొదలవుతున్నాయి. టైంటేబుల్ కూడా

ఇచ్చేశారు"

"అయ్యో అలాగా, అసలు మురళి పెళ్లి మేలో పెట్టుకుంటే బాగుండేది, నాకు కూడా ఇప్పుడు ఆడిట్ గొడవ ఉంది" అన్నాడు ఆనంద్.

"వాళ్ల జాతకాలకి ఇంకో ఆరు నెలల వరకూ ముహూర్తాలే లేవంట"

"సరేలే నువ్వు వెళ్లిరా కవిత! పిల్లల్ని నేను చూసుకుంటాను. నో ప్రాబ్లెమ్" ఆనంద్ అన్నాడు.

"మీరు పొద్దు పొడిస్తే గానీ ఇల్లు చేరరు. పిల్లలు స్కూలు నుంచి నాలుగింటికే ఇంటికి వచ్చేసి బిక్కుబిక్కుమంటూ ఉంటారు. ఆరింటి వరకు మన పక్క అత్తయ్యగారింట్లో ఆడుకుంటూ ఉన్నా, అప్పటికయినా మీరు ఇంటికి చేరాలి కదా!" అంది కవిత.

"అబ్బా! నీకు తోచదు ఒకళ్లు చెబితే వినవు? ఆఫీసు టైమ్‌ని నేను ఎడ్జెస్ట్ చేసుకుంటాను, సరేనా! నువ్వెళ్లు పెళ్లికి!" విసుగ్గా అన్నాడు ఆనంద్.

అతన్ని రమ్మనకపోతే అదే చాలు, అదే టెన్షన్‌లో ఉన్నాడతను!

అయిష్టంగా తలూపింది కవిత!

★ ★ ★

కవితని రైలెక్కించి పంపించాక ఒక రోజు బాగానే గడిచింది అతనికి. రెండో రోజుకి ఇల్లంతా చికాకుగా ఉంది. ఎక్కడ పడితే అక్కడ బట్టలు, తిని పారేసిన పళ్లాలు, ఎంగిలి గ్లాసులు, ఎంత సర్దినా ఎక్కడా నీటుగా ఉండటం లేదు!

'అదే కవిత ఉంటేనా?' ఆలోచన మొదలైంది అతనిలో.

కాఫీ గ్లాసు తాగి కింద పెట్టిన మరుక్షణంలో దాన్ని మిలమిలలాడేలా తోమేసి స్టాండులో పెట్టేసేది. కవితను మిస్ అవుతున్న ఫీలింగ్!

మర్నాడు అతను ఆఫీసు నుంచి ఇల్లు చేరేటప్పటికి రాత్రి తొమ్మిది దాటిపోయింది. పక్కింటి వాళ్లింట్లోకి వెళ్తూంటే సన్నగా మాటలు వినిపించాయి!

"కాత్యాయని! పడుకుందాంరా! అప్పుడే తొమ్మిది దాటుతోంది" పక్కింటాయన గొంతు వినపడుతోంది.

"చాల్లెండి మీకెప్పుడూ 'దానికి' వేళాపాళా లేనే లేదు! అయినా వరండాలో కూర్చుని కవిత పిల్లలు వాళ్ల నాన్న కోసం సాయంత్రం నుంచి ఎదురుచూస్తున్నారు పాపం!"

"వాళ్ల కోసం నా మూడ్ పాడుచేసుకోమంటావా ఏంటి? అయినా వాళ్ల అమ్మానాన్నని చూస్తేనే నాకు చిరాకు తన్నుకొస్తుంది! సంసారంలో సుఖపడడం చేతకాని చెత్త దాంపత్యం వాళ్లది!"

"అబ్బా, హుష్! ఊరుకోండి, గేటు చప్పుడయ్యిందీ, ఆనంద్‌గానీ వచ్చాడేమో చూద్దాం ఉండండి" అంటూ తలుపు తీసింది.

ఎదురుగా ఉన్న ఆనంద్‌ని చూసి తమ మాటలు విన్నాడేమోనన్న సిగ్గుతో పక్కకి జరిగింది!

కొప్పునిండా మల్లెపూలతో నిండుగా మహాలక్ష్మిలా ఉందావిడ.

"పిల్లలేరి" అన్నాడు. పక్కకి చూపించిందామె! ఆనంద్ పిల్లల వంక చూశాడు!

అన్నం తినకుండానే అలాగే పిల్లలు నిద్రపోయారు. తోటకూర కాడల్లా వాలిపోయిన వాళ్లను చూడగానే జాలి కలిగింది అతనికి. వెంటనే తన మీద తనకే కోపం వచ్చింది. మర్నాడు ఆఫీసుకు వెళ్లగానే రెండు రోజులు సెలవు అప్లై చేశాడు.

"ఆడిట్ అవుతోంది, నో లీవ్!" అన్నాడు ఆఫీసర్ చిరాకుగా!

చివ్వున తలెత్తి చూశాడు ఆనంద్ ఆయన మాటలకి హర్ట్ అవుతూ!


"అదేమిటి సార్, రాత్రింబవళ్లు పని చేస్తాను. అన్ని పనులు నా సొంత పని కన్నా శ్రద్ధగా పూర్తి చేస్తాను. ఇప్పుడు నాకవసరమైన రెండు రోజులు సెలవడిగితే కుదరదంటారా?" ఆఫీసర్‌తో పోట్లాటకి సిద్ధమయ్యాడు ఆనంద్ మొదటిసారిగా!

"నథింగ్ డూయింగ్, నీకిస్తే మిగతావాళ్లు కూడా అడుగుతారు. అందరికీ నేను సమాధానం చెప్పలేను!" అన్నాడాయన!

"అలా అయితే నా వర్కు ఏమిటో క్లియర్‌గా చెప్పండి. అందరికీ సమానంగా వర్క్ డిస్ట్రిబ్యూట్ చేయండి! నా టైము అయిదింటి వరకే! అంతవరకే నేను పనిచేస్తాను. మీరూ రూల్ ప్రకారం వెళ్లారు, నేను ఇక నుంచి రూల్‌గానే పని చేస్తాను!" విసురుగా చెప్పి క్యాబిన్ నుంచి బయటకు వచ్చాడు ఆనంద్ మండిపడుతూ!

అయిదింటికి బైక్ స్టార్ట్ చేసి వెళుతున్న ఆనంద్‌ని ఆఫీస్ స్టాఫ్ అంతా వింతగా చూశారు, సూర్యుడు పడమట ఉదయించినట్టు!

★ ★ ★



# హిట్ కోసం...

ఆమధ్య బాలకృష్ణ-సిమ్రాన్ పెయిర్‌కి మంచి క్రేజ్ లభించింది. సమరసింహారెడ్డి, నరసింహానాయుడు సినిమాల్లో వీళ్ల డాన్సులు అదరగొట్టాయి. ఇప్పుడు బాలకృష్ణ తాజా చిత్రం 'సింహా'లో నయనతార కూడా నటిస్తోందిట. బాలయ్యబాబుతో జంటగా నటిస్తే కెరీర్‌లో ఎంతో కలిసొస్తుందని భావించడం వల్లే నయనతార 'సింహా'ని ఒప్పుకున్నట్టు టాలీవుడ్ జనాల ఉవాచ. అంతేకాదు, సిమ్రాన్ అంటే తనకెంతో ఇష్టం అని చెప్పే నయనతార ఆమె రూట్‌నే ఫాలో అవుతున్నట్టుంది అనీ అంటున్నారు.

ఇంటిపని, వంటపని అయ్యేటప్పటికి తల ప్రాణం తోకకి వచ్చింది అతనికి! పిల్లల్ని చదివించి అన్నం తినిపించి పనులు పూర్తి చేసేటప్పటికి భరించలేని అలసట కమ్ముకుంది అతనిలో! క్షణక్షణానికి కవిత రూపం అతని కళ్ల ముందు కదలాడసాగింది.

'సంపాదిస్తేగా ఆడదానికి డబ్బు విలువ తెలిసేది' ఎప్పుడూ కవితని తను హేళనగా కించపరుస్తూ అనే మాటలు గుర్తుకు వచ్చాయి అతనికి!

'తను ఎన్ని వేలు సంపాదించినా కవిత పనికి, ఆమె శ్రమకు, ఆమె ప్రేమకి, అభిమానానికి అసలు విలువ కట్టగలడా?'

కవితకేం లోటు చేశాడో, ఆమె ప్రేమ ముందు తనెంత అల్పుడో అర్థం అయ్యింది ఆనంద్‌కి!

జీవితంలో సంపాదనకు ఎంత ప్రాధాన్యత ఉందో, భాగస్వామికి అంతకంటే ఎక్కువే ఇవ్వాలి. సంపాదనే ముఖ్యమనుకుంటూ సౌఖ్యాన్ని కోల్పోయాడు. కవిత విశ్వాసాన్ని కూలద్రోశాడు! తనెంత మూర్ఖంగా సంసార సుఖాన్ని వదులుకుని సంపాదన వైపుకు పరుగెత్తాడో అర్థం అయ్యింది ఆనంద్‌కి.

కవిత రాక కోసం వేయి కళ్లతో ఎదురుచూడసాగాడు అతను!

* * *

"పెళ్లవ్వగానే మూడు నిద్రలకీ ఆడపడుచువి నువ్వే వెళ్లాలంటూ అమ్మ కళ్లనీళ్లు పెట్టుకుంది. అయ్యో ఆయనకు ఇబ్బందే, పిల్లలకు కూడా పరీక్షలు అంటే వినలేదు, మురళి కూడా గట్టిగా పట్టుబట్టాడు. ఇక తప్పలేదు నాకు!"

కవితలోని అందాలు అతనిలో పరవశాన్ని రేపుతున్నాయి. ఎరుపు రంగు వర్క్ చీర, తలనిండా మల్లె పూలతో మనోహరంగా ఉంది. శంఖం లాంటి మెడలో తెల్లటి ముత్యాల దండ, తెల్లని చేతుల మీద అందంగా మెరుస్తున్న ఎర్రటి గాజులు, సోగకళ్లలో వింతకాంతులు, చల్లటి వెన్నెల కిరణాల్లా మధ్యమధ్యలో కవిత పెదవులపై మెరుస్తున్న చిరునవ్వులు అన్నీ అతనికి నయనానందకరంగా తోస్తున్నాయి.

ఆమెను చూస్తుంటే అతనిలో ఏదో అలజడి!

"ఓయ్? ఏమిటి? అలా చూస్తున్నారు?" అంటూ అందంగా సిగ్గుపడింది!

అతనితో మాట్లాడుతూనే పిల్లలు పరీక్షలు ఎలా రాశారో కనుక్కుంది.

క్వశ్చన్ పేపర్లన్నీ చూసి డౌట్ ఉన్నచోట పిల్లలు చేత జవాబులన్నీ చెప్పించుకుంది!

"బాగానే రాశారండీ? మీరు దగ్గరుండి చదివించారు కదా!" చివరికి సంతృప్తిగా అంది.

"బావుంది నీ జోకు! తెల్లవారి పరీక్ష అయితే నేను చదివించేదేముంటుంది? ముందు నుంచి అన్నీ ప్రిపేర్ చేయించి వాళ్లని పరీక్షలకి రెడీగా ఉంచావు?" ప్రేమగా ఆమె కళ్లలోకి చూస్తూ అన్నాడు ఆనంద్!!

* * *

మర్నాడు-

"రాహుల్, మేఘన ఏరి?" ఇంటికి వస్తూనే అడిగాడు ఆనంద్.

ఆనందంతో ఉప్పొంగిన మనసుతో ఆశ్చర్యంగా నిలబడిపోయింది కవిత!

ఆమె బుగ్గ మీద చిన్నగా చిటికెవేసి "ఓయ్? ఏమిటా చూపు?" అన్నాడు.

"నా ఆశ్చర్యానికి మూడు కారణాలు?" మురిపెంగా అతని వంక చూస్తూ అంది కవిత!

"అబ్బో, ఏమిటో?" అని హుషారుగా అన్నాడు.

"ఒకటి! సాయంత్రం ఆరు గంటల కన్నా ముందే మీరు ఇంటికి రావడం!"

"ఆహా!"

"రెండు- ఇంటికి రాగానే చాలా కాలానికి 'పిల్లలేరి' అని మీరడగటం...మూడు- ఈ వారం రోజుల బట్టి ఇంటిని, పిల్లల్ని మీరెంతో బాధ్యతగా చూసుకున్న తీరుకు?" అతని భుజం చుట్టూ చేయి వేసి ఆప్యాయంగా అంది!

ఆమె తల్లి మనసులో తడికి చలించిన అతనికి మాట్లాడటానికి గొంతులో ఏదో అడ్డుపడినట్లనిపించింది. చటుక్కున లేచి లోపలికి వెళ్లిపోయాడు!


స్నానం చేసి ఫ్రెష్ అయి వచ్చిన ఆనంద్‌కేసి వింతగా చూసింది కవిత.

ఊరు నుంచి తెచ్చిన జంతికలు, లడ్డు ప్లేట్లో పట్టుకు వచ్చి అతనికి ఇచ్చింది.

ఇల్లంతా నీటుగా సర్ది ఉంది. 'నా చోటు ఇదే సుమా' అన్నట్టు ప్రతీ సామాను చక్కగా అమరి ఉంది.

"పరీక్షలయిపోయాయి, సెలవులు కదా సినిమాకి వెళ్దామని గొడవచేస్తే మన వీధిలో పిల్లలంతా కలిసి వెళుతుంటే వాళ్లతో పంపాను!" ఎదురుగా కూర్చుంటూ అంది.

"అలా ఎందుకు? మనమే సినిమాకి తీసుకెళ్లే



# తనకి తనే గిఫ్టు

శ్రియ నటించిన 'వాట్స్ కుకింగ్ స్టెల్లా' ఈమధ్య కెనడాలోని టొరొంటో ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించబడింది. ఆ సినిమా చూసినవాళ్లు శ్రియని తెగ పొగిడేశారట. చాలా బాగా చేసావంటూ అభినందనల వర్షం కురిపించేసరికి శ్రియ ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బైపోయింది. అలాంటి సంతోష సమయంలో తనకి తనే ఓ గిఫ్టు కొనేసుకుందిట. టొరొంటోలో అలా బయట షాపింగ్‌కెళ్లి ఏకంగా నాలుగున్నర లక్షల విలువైన ఓ రిస్ట్ వాచ్ కొనుక్కుందిట. ఆమాత్రం ఖరీదు వుండాలి కదా!

వాళ్లం కదా!" ఆనంద్ అన్నాడు!

"మీకు ఆఫీసు, ఆలస్యం అవుతుందని, వాళ్లు సరదాపడుతున్నారని నేను పంపానండీ!"

"కవితా! ఇలా రా దగ్గరగా కూర్చో. నేను నిన్ను చాలా నిర్లక్ష్యం చేశాను. నేనెంత పొరపాటు చేశానో ఇప్పుడే నాకర్థమవుతుంది! ఇక నుంచి అలా జరగదు! సరేనా! నిజంగా సారీ" బాధ ధ్వనిస్తున్న కంఠంతో అన్నాడు.

అతని మాటలకి ఆమె కళ్లలో నీళ్లు నిలిచాయి!

"అబ్బా, అవేం మాటలు, అసలు మీరు నిర్లక్ష్యం చేయడం ఏమిటి? మనిద్దరం కలిసి ఈ సంసారాన్ని, పిల్లల్ని ఒడ్డుకి చేర్చాలి, అంతే కానీ..." కళ్లు తుడుచుకుని, నవ్వేస్తూ అంది.

"కవితా!"

"అబ్బ ఆ విషయాన్ని వదిలేయండి! మొన్న పెళ్లిలో అమ్మ నాకు చిట్కాలు చెప్పింది, మీకు చెప్పనా" ఉత్సాహంగా అంది ముందుకు వంగుతూ!

"రోజూ పది నిముషాలు నా కళ్లల్లోకి చూస్తూ నా గురించే, కేవలం నా గురించే మీరు ఆలోచించాలి" ఆశ్చర్యంగా చూశాడతను!

"రెండవది నేను రోజూ 100 నుంచి 200 వరకు సన్నజాజుల్ని చెట్టు నుంచి కోయాలి!" చెబుతూ కవిత గట్టిగా నవ్వేసింది!

కవిత చెబుతుంటే ఆనంద్‌కి నవ్వొచ్చింది!

"అమ్మ చెప్పగానే నేను కూడా ఇలాగే నవ్వేశాను! ఇవా, ఇలాంటి సూత్రాలతో సంసారం సవ్యంగా సాగుతుందా అని!"

క్షణం ఆగి కవిత అంది "అంటే అమ్మ ఏమందో తెలుసా?"

ఆసక్తిగా చూశాడతను!

"కవితా! మీ తరం వాళ్లకు తెలిసింది ఒకటే 'పరుగు' ఎక్కడ వెనకబడిపోతామో అనుకుంటూ మరో ఆలోచన లేకుండా పరిగెడ్తున్నారు. నేను పెద్దగా చదువుకోలేదు, నాన్నది వ్యవసాయమే! మేం ఎలా పెరిగామో, మిమ్మల్ని అలాగే పెంచాం. మేం తిన్నదే మీకూ పెట్టాము. ఆడుతూ పాడుతూ మా సంసారాన్ని మేము నడుపుకున్నాం. మధ్యలో ఆటుపోట్లు వచ్చినా, ఒకళ్ల కోసం ఒకళ్లం తోడుగా, నీడగా నిలిచే వాళ్లం! మరి మీ తరమో? సంపాదించిన ప్రతి పైసా మీ పిల్లలకు కూడా పెట్టేయాలన్న తాపత్రయంతో మీ జీవితాలని ఫణంగా పెడుతున్నారు. ప్రేమించటం అన్నది మర్చిపోతున్నారు. రోజురోజుకి మగాడికి సంపాదన మీద యావ పెరిగిపోతోంది. అలాగే ఆడదానికి సహనం పూర్తిగా తగ్గిపోతోంది. అందుకే నేను చెప్పిన రెండు సూత్రాలు పాటించి చూడండి! మగాడిలో ప్రేమ పుట్టుకు వస్తుంది, ఆడదానికి సహనం వల్ల సంసారం సజావుగా సాగుతుంది?"

"అత్తయ్య, మన జీవితాల్ని ఎంత చక్కగా విశ్లేషించారు, కవితా! పక్కింటి ఆంటీ వాళ్లకీ అరవై ఏళ్లు దాటినా వాళ్లు ఎంత బాగా లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నారో, ఎంత సంతోషంగా ఉన్నారో చూస్తుంటే మనం వేస్ట్ అనిపించింది!" అన్నాడు ఆనంద్!

"నిజమండీ! అయినా ఈ మధ్యన ఊరికే చిరాకు, కోపం ఎక్కువయిపోతున్నాయి. అమ్మ చెప్పిందని మేడ మీదకెళ్లి సన్నజాజులు కోశాను. అయిదు నిముషాలకే ఓపికంతా పోయింది. అయిదు రూపాయలు పెడితే మూర పూలు వస్తాయి. ఎంత విసుగొచ్చిందో, ఏం కోస్తాము అనిపించింది. అయినా ఓపిగ్గా కోస్తే ఎన్ని పూలు వచ్చాయో, చూడండి!" కవిత వెనక్కి తిరిగింది.

సన్నజాజి పూల వాసన గుప్పుమని సోకింది అతనికి! కళ్లు మూసుకుని పూల వాసనని ఆఘ్రాణిస్తూ ఆమె నడుం చుట్టూ చేయి వేసి దగ్గరకు లాక్కుంటూ మెడ మీద చిన్నగా ముద్దు పెట్టాడు ఆనంద్!

ఆ చిన్న ముద్దుకే ఆపాదమస్తకం చిగురుటాకులా వణికింది కవిత! మనసంతా ఆహ్లాదభరితమై తన్మయత్వంతో ఆకాశంలో తేలిపోయినట్టనిపించింది ఆమెకి!


'మనసు స్పందించడానికి కథలు, దృశ్యాలు, మాటలు ఇన్ని కావాలా? చిన్న స్పర్శ, చిన్న నవ్వు, చిరుముద్దు ఇది చాలదూ..'

"ఓయ్!" గుసగుసగా అన్నాడు చెవి దగ్గర!

"ఊ" మత్తుగా అంది, అతన్ని మరింతగా ఆనుకుంటూ!

మునిపంట ఆమె చెవి చివర మెత్తగా నొక్కి- "అత్తయ్య చెప్పింది నువ్వు బాగానే పాటించావు. నీ డ్యూటీ ఓవర్! మరి నా వైపు ఇటు తిరుగు, నీ కళ్లల్లోకి చూడనీ నన్ను!" అంటూ ఆమెని తన వైపు అపురూపంగా తిప్పుకున్నాడు!

అతని కళ్లతో జత కలిపి చూడలేక లతలా అతన్ని పెనవేసుకుపోయింది కవిత, సిగ్గుతో!



# సెక్సీ కత్రినా

బాలీవుడ్ భామ కత్రినా కైఫ్ ఆసియాలోకెల్లా పాపులర్ అయిన అత్యంత సెక్సీ భామగా మరోసారి టైటిల్ కొట్టేసింది. గత ఏడాది కూడా ఈ క్రెడిట్‌ని సాధించిన కత్రినాకి ఈసారి కూడా ఈ గుర్తింపు లభించడం ఆమె సినీ కెరీర్‌కి బోల్డంత మేలు చేస్తుందని సినీజనాల ఉవాచ. ఈ సంగతి విన్న సెక్సీ బాలీవుడ్ సుందరాంగులు చాలా మంది తెగ ఫీలైపోయారట. వరసగా ఇలాంటి గుర్తింపు తెచ్చేసుకున్న కత్రినా నిజంగా ఎంత అదృష్టవంతురాలు కదా అని వాపోతున్నారట.